ChimataMusic.com

# రానేల వసంతాలే??

**చిత్రం: డాన్స్ మాస్టర్ (1986)**

**పాడినవారు: చిత్ర**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: ఇళయరాజా**

---

**పల్లవి:**

రానేల వసంతాలే??

శృతి కానేల సరాగాలే??

నీవే నా జీవన రాగం.. స్వరాల బంధం!!

నీవే నా యవ్వన కావ్యం.. స్మరించే గీతం!!

రానేల వసంతాలే??

**చరణం 1:**

ఈ మౌన పంజరాన, నే మూగనై..

నీ వేణువూదగానే, నీ రాగమై..

ఇగిరే శోకమై.. విరిసే తోటనై..

ఏ పాట పాడినా, అది పూవులై..

అవి నేల రాలినా, చిరు తావినై..
బదులైన లేని ఆశలారబోసి!!

రానేల వసంతాలే??

## చరణం 2:

ఓ ప్రేమికా చెలియా, ఒడి చేరవా..
ఈ చెలిమినీ ఇపుడే, దరి జేర్చవా..

రగిలే తాపమే, ఎదలో తీరగా

నీ చూపుతోనే, చలి తీరగా..
నీ స్పర్శతోనే, మది పాడగా..
ఎద మీటి పోయె ప్రేమగీతి లాగా!!

**రానేల వసంతాలే??**
**శృతి కానేల సరాగాలే??**
**నీవే నా జీవన రాగం.. స్వరాల బంధం!!**
**నీవే నా యవ్వన కావ్యం.. స్మరించే గీతం!!**

**రానేల వసంతాలే??**
**శృతి కానేల సరాగాలే??**